



మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




గురువారం 24 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

## సూర్యాపేటలో అత్యధికంగా పలికిన వినాయకుడి లడ్డు







భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

గత 75 సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న శ్రీ వేదాంత భజన మందిరంవారు ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ లు అత్యధికంగా మూడు లక్షల ఇరవై ఒక్క వెయ్యి రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. గత ఏడాది రెండు లక్షల ఇరవై ఒక్క వెయ్యి లడ్డు వేలం కాగా ఈ సంవత్సరం లక్ష రూపాయలు అదనంగా వేలంపాట ద్వారా ఆలయానికి ఆదాయం చేకూర్చింది. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూల సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ నివేదిత లక్షాది, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , మాజి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి భక్తులను విశేషంగా ఆకర్షించుకున్నారు. ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతల కృపాకర్ , రంగరాజు రుక్మారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ , జీడి బిక్షము, బైరు వెంకన్న, భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ అర్చకులు ధరూర్ సింగరాచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

భానుపురి /సూర్యాపేట కల్చరల్



గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ఆకాంక్షించారు. సూర్యాపేట పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన పూజలు ముగిసిన అనంతరం లడ్డూ ప్రసాదాల బహిరంగ వేలం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి లడ్డూను చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి రూ. 21,116కు వేలంలో కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్ రూ. 15,116కు దక్కించుకున్నారు. గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని, వినాయకుని కృపతో పట్టణ ప్రజలందరికీ మంచి జర గాలని నివేదిత ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించామని, సిబ్బంది, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పండుగలు ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొం దిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ గండూరి రమేష్, ఆర్వో జానేశ్వరి, మున్సిపల్ సిబ్బంది సంగు మాధవి, ఎం.డి. గౌసుద్దిన్, యాదగిరి, ఇండ్ల మనోజ్, హరిత, వెంకటేశ్వర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జె. వెంకన్న, నాగరాజు, హాజారీ రమేష్, మధు, బిక్షం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 76 వేలకు గణపతి లడ్డూను దక్కించుకున్న జ్యూస్ పాయింట్ సైదులు



భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన వేలం పాటలో జ్యూస్ పాయింట్ తెల్సూరి సైదులు ధనలక్ష్మి దంపతులు 26 కేజీల గణనాథుని లడ్డూను 76 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని, నిమజ్జనం వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్గదర్శి యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షుడు సలిగంటి శ్రీనివాసు, కార్యదర్శి కారింగుల వేణు, పర్వతం ఉపేంద్ర చారి, నేరెళ్ల నరేష్, గుణగంటి మధు కుమార్, పొదిల హరి రాంప్రసాద్, మద్దెల అరవింద్, కృష్ణ కుమార్, కిషోర్, నేరెళ్ల యతిన్, దోరెపల్లి సైదులు, మిధున్, ఫణి, సాయి కుశాల్, తెల్సూరి వెంకటేశు రేణుక, సాయి చరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి అన్నారు, జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్ హోటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వర్ నేత్రాలయ అత్యాధునిక కంటి సంరక్షణ లేజర్ వైద్యశాలను మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యశాల నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సూర్యాపేట పట్టణ ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సేవలను స్థానికంగానే అందించేందుకు మరిన్ని వైద్య సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు కండ్లను నిర్లక్ష్యం చేయకుండా సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నట్లు కండ్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, నాయకులు పంతంగి దశరథ, పడిదల రవి, నేత్రాలయ వైద్యశాల వైద్యులు డాక్టర్ బొమ్మిడి



క్రాంతి, డాక్టర్ నరేష్, బొమ్మిడి రవీంద్రనాథ్, మీలా మహదేవ్, బొమ్మిడి సురేందర్, మొరిశెట్టి శ్రీను, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పరిరక్షణ–సామాజిక బాధ్యత

భానుపురి/సూర్యాపేట టౌన్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం తో పాటు వాటిని పరిరక్షించి, పెంచాల్సిన బాధ్యత అని, దీనిని ఒక సామాజిక అంశంగా భావించాలని గ్రీన్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. బుధవారం ఉదయం 10వ వార్డులోని చందన గ్రూప్ విద్యా సంస్థల కళాశాల ఆవరణలో గ్రీన్ల ఆధ్వర్యంలో అధ్యక్షులు 49వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా కళాశాల విద్యా సలహాదారులు, సామాజికవేత్త గుండా రమేష్, ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ కె వేణు గోపాల్ రెడ్డి హాజరుకాగా ప్రాంగణమంతటా సుమారు 100 మొక్కలను వేప, రావి, కానుగ, నిమ్మ, దానిమ్మ మరియు పూల చెట్లను నాటి, వాటి పరిరక్షణ, పెంపకము బాధ్యతలను కళాశాల విద్యార్థులను గ్రూపులుగా విభజించి అప్పగించారు. ఇంకా పర్యావరణ పరిరక్షణ దిశగా సకాలంలో వర్షాలు కురవాలన్న, గ్లోబల్ వార్మింగ్ నివారించబడి వాతావరణంలో ప్రాణవాయువు



పెరగాలన్న మొక్కల పెంపకం జీవితకాల నిత్య ప్రక్రియగా కొనసాగించాలని వారు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, దేవరశెట్టి నాగరాజు, ఉపల శ్రవణ్, ముప్పారపు నాగేశ్వర రావు, మిరియాల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్, సంపత్, లక్ష్మీనారాయణ, శ్యామ్, అలేఖ్య, విజయలక్ష్మి, హేమమాలిని, రామచంద్రయ్య, బెల్లీదే శ్రీనివాస్, దారం శ్రీనివాస్ తదితరులు క్లబ్ సభ్యులు హాజరైనారు.

## నిమజ్జనం రోజుకొనసాగుతున్న బుల్లెట్ ట్రైన్ సాధన దీక్ష

భానుపురి /సూర్యాపేట టౌన్


సూర్యాపేట జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్ష బుధవారం నాటికి 41 రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు పలువురు పట్టణ ప్రముఖులు సంఘీభావం తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన ఈ దీక్షను ప్రముఖ న్యాయవాది తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్ దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహ దారి 65 ను ఆనుకొని బుల్లెట్ ట్రైన్ రావాల్సిందేనని ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఉద్య మాలను ఉధృతం చేస్తానని చేస్తామని హెచ్చ రించారు. అదేవిధంగా ఈ దీక్షకు టిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట మండల యూత్ నాయకులు చేరుకు అయోధ్య సంఘీభావం




తెలిపారు. కాగా 41వ రోజు దీక్షలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు సామాజిక వేత్తలు ప్రజా సంఘాల నాయకులు మండారి డేవిడ్ కుమార్ రమణాచారి,వెలుగు వనిత, సీనియర్ జర్నలిస్టులు భూపతి రాములు గౌడ్,కందుకూరి యాదగిరి, భూర వెంకటేశ్వర్లు, నాగవెల్లి కరుణా కర్, యార్కకచర్ల శోభారాణి, నల్లగొండ నాగన్న, నల్లగొండ రమ్య,ధరావతు రవీ oదర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల 25 న ఎస్ .పి. బాల సుబ్రహ్మణ్యం 6వర్ధంతి సభ

భానుపురి/సూర్యాపేట టౌన్




ఈ నెల 25 శుక్రవారం సాయంత్రం స్థానిక బాలాజీ హోటల్ బాంకెట్ హాల్లో మనం వికాస వేదిక ఆధ్వర్యంలో గంధర్వ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం ఆరవ వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సహకార అధికారి కనిగిరి శ్రీరామ్ ముఖ్య అతిథిగా విశిష్ట అతిథులుగా మీలా మహదేవ్, పెద్దిరెడ్డి రాజా విచ్చేయు చున్నారని తెలిపారు. ఇరిగి కోటేశ్వరి జ్యోతి ప్రజ్వల చేసే ఈ సభ కన్వీనర్ గా తోట శ్యాం ప్రసాద్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ సినీ గాయకులు మధు బాపు శాస్త్రి, శ్రీదేవి గార్ల సంగీత విభవరి లో బాలు పాడి పాటలు వినిపించనున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గండూరి శంకర్ ,అప్పం శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది మేడిగే ఈశ్వర్ కుమార్, తికుళ్లసాయి రెడ్డి,డాక్టర్ మిన్న శివరామకృష్ణ, యామా ప్రభాకర్,గాలి శ్రీనివాస్ ,న్యాయవాది శశిధర్, బో నగిరి భాస్కర్ ,డిఎస్పి శర్మ, భాగ్యశ్రీ వెంకన్న, సకినాలకృష్ణ, మొదలగువారు ఆత్మీయ అతిథులుగా రానున్నారు అని తెలిపారు . ఈ సభకు వ్యాఖ్యాతగా గుండా రమేష్ వ్యవహరిస్తారు అన్నారు. పలువురు సంగీత కారులు, గాయకులు, సంగీతాభి మానులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు కావున బాలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## నిమజ్జన ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు... ఎస్పి







భానుపురి/సూర్యాపేట టౌన్

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద జరుగుతున్న గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియను జిల్లా ఎస్పీ కె. నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనాల సందర్భంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల కమాండ్ కంట్రోల్ వ్యవస్థను పరిశీలించిన నిమజ్జన ప్రాంతంలోని మూడు క్రేన్ల వద్ద కొనసాగుతున్న నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. నిమజ్జనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రాంతంలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నిమజ్జన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదిక ద్వారా ప్రాంగణంలో భద్రత పరిశీలించి భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడారు, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అందరూ సహకారంతో, శాంతియుతంగా ముగించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు పెద్దలు నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చే ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు , ఇతర శాఖల అధికారులకు సహకరించాలని, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని ఎస్పీ కోరారు. ఎస్పి వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టి పెరిగిన గ్రామం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం నా యొక్క బాధ్యతగా భావిస్తున్నాను

భానుపురి/తిరుమలగిరి




పుట్టి పెరిగిన గ్రామం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం నా యొక్క బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి తిరుమలగిరి మండలం తాటిపాములలో రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో జెడ్పీ హైస్కూల్ బలోపేతం పనులకు, రూ.2 కోట్ల జెన్ కో నిధులతో ప్రైమరీ స్కూల్ బలోపేతం పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం రూ.16 కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్--కమ్-- బ్రిడ్జి పనులను పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లో మెరుగైన విద్య అందించడానికి 7 కోట్ల నిధులతో హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లో అదనపు గదులు నిర్మించడం జరుగుతుందని, ఇట్టి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా ఒక సంవత్సరంలోపు పూర్తి చేసి ఇవ్వాలని గుత్తందా రులను మంత్రి ఆదేశించారు. అలాగే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే మంత్రి ఒక్కొక్క అంగన్వాడి కేంద్రంనకు 20 లక్షలు చొప్పున మొత్తం 4 అంగన్వాడి సెంటర్లకు 80 లక్షలు మంజూరు చేసి మంచి నాణ్యతతో చుట్టూ ప్రహరీ గోడ, టాయిలెట్స్ తో ఆధునిక పద్ధతిలో అంగన్వాడి కేంద్రాలను నిర్మించాలని అన్నారు. రూ.16 కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్--కమ్--బ్రిడ్జి పనుల ను పరిశీలన చేసిన మంత్రి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేసి తుంగతుర్తి నియోజకవర్గానికి నీరు అందిస్తామని అలాగే సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ మాట్లాడు తూ రాబోవు రోజులలో తుంగతుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, స్త్రీ శక్తి భవనాలు పాఠశాలకు పక్క భవనాలు నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ, సూర్యాపేట మార్కెట్ చైర్మన్ వీణా రెడ్డి, ఆర్డిఓ వేణుమాధవ్, డి సీసీ ప్రెసిడెంట్ గుడిపాటి నరసయ్య, సర్పంచ్ కిషన్ ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 42వ వార్డులో 20,501కు పలికిన గణపతిలడ్డూ



భానుపురి /సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట పట్టణంలోని 42వ వార్డు గణేష్ నగర్‌లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినసట్టు శంకర్, సట్ల మధు, కూసు పరమేష్, ఉమాకాంత్, రాము, జాని, పవన్, సుధాకర్, సైదులు, రాజేష్, సోమా ప్రవీణ్, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలంపాట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా,సట్ల బ్రదర్స్ 20,501 రూపాయల కు గణేష్ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యులు మాట్లాడుతూ, గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## లక్కీ డ్రాలో ఎలక్ట్రిక్ స్కూటీ గెలుపు

భానుపురి /సూర్యాపేట టౌన్



వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా 19వ వార్డు భగత్‌సింగ్‌నగర్‌లో నిర్వహించిన మూడో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి లక్కీ డ్రా నిర్వహించారు. కమిటీ సభ్యులు కన్న సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రాలో పులుసు నరహరి--మహేశ్వరి దంపతులు ఎలక్ట్రిక్ స్కూటీని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ముఖేష్, సహన్, మహేష్, రాజేష్, శ్రీకాంత్, అశోక్, గాదే మహేష్, ప్రభాకర్, రామకృష్ణ, యశ్వంత్, మధు, ప్రణీత్, ప్రళయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శోభయాత్రలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట భానుపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్రలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి శోభయాత్రలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, శ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలను నాటి సంరక్షించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది అన్నారు. బుధవారం సూర్యాపేట జమ్మిగడ్డలోని లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. హోటళ్లు, కూరగాయల మార్కెట్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలకు చేతి సంచులు అందించడం మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ చైర్మన్ మీలా మహదేవ్, గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ పెండం చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ మిరియాల సుధాకర్, త్రివేణి విద్యాసంస్థల నిర్వాహకులు హరి, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, పంతంగి దశరథ, పడిదల రవి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెలిదే శ్రీనివాసులుని అభినందించిన బచ్చు పురుషోత్తం

భానుపురి/సూర్యాపేట టౌన్

గణేష్ నిమజ్జనం సందర్భంగా బొడ్రాయి బజార్ లోని శ్రీ వేదాంత భజన మందిరం లో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద గల లడ్డును శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు మొట్టమొదటి సారిగా దేవాలయ చరిత్రలో అత్యధికంగా రూ.3 లక్షల 21 వేల రూపాయలు పాట పాడి దక్కించుకోవడం తో సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం స్వయం గా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

